805) గుండక్రియ

ప॥ నన్ను నిన్ను నెంచుకోవో నారాయణా। అన్నియు నీ చేతినే అదివో నారాయణా॥

చ॥ నా మన సెరుగవా నారాయణా నేడు। నాములాయె వయసులు నారాయణా।
నామధారికపు మొక్కు నారాయణా। ఆముకొని నీ ప్రియము లందునే నారాయణా॥

చ॥ నగుతా నే నంటినింతే నారాయణా యిదె। నగ రెఱిగిన పని నారాయణా।
నగవులు మాకు చాలు నారాయణా। అగడు సేయకు మికను అప్పటి నారాయణా॥

చ॥ ననలు నీ వినయాలు నారాయణా, మంచి। ననుపంటి మిదివో నారాయణా।
ఘనుడ శ్రీవేంకటాద్రి గలసితి విట్లైనను। అనుమాన మెల్లా బాసెను అందు నారాయణా॥